VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE: 9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి B.A.,L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి బుధవారం 26-07-2023 సంపుటి : 04 సంచిక : 284 పేజీలు : 8 వెల : రూ 3-00

## విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయని జగన్ ప్రభుత్వం

**విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే, రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతాం,,, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ టీఎన్ఎస్ఎఫ్**




పెద్దకడబూరు జూలై 25:౧( విభారె న్యూస్)పెద్దకడబూరు మండలంలో తలపెట్టిన విద్యాసంబంధు విజయవంతం ఏఐఎస్ఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు ఎస్. ఈరేష్ ఏఐవైఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు. జాఫర్ పటేల్,టిఎన్ఎస్ఎఫ్ మంత్రాలయం కార్యనిర్వాహక కమిటి కార్యదర్శి హనుమంతు, మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నన్ను గెలిపించండి ప్రతి ఒక్క విద్యార్థికి అమ్మ ఓడి ఇస్తానని అలాగే అలాగే హాస్టల్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలతో పాటు స్కూళ్లకు సన్న బియ్యం సరఫరా చేస్తానని,మరియు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తానని నమ్మబలికి విద్యార్థులు ఓట్లతో అధికారాన్ని చేపట్టి జగన్ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల కావస్తున్న విద్యార్థులకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేదని అన్నారు డిగ్రీ విద్యార్థులకు విద్య దీవేన వసతి దీవెన ఒక్కో విద్యార్థి కు సంవత్సరానికి 20వేల ఇస్తానని డిగ్రీ విద్యార్థులను మోసం చేశాడు అలాగే, కలిగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు లెక్చరర్స్ పోస్టులు భర్తీ చేస్తాను ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్,మెగా డీఎస్సీ, విడుదల చేస్తాను అన్నారు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని అన్నారు ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజణ పథకాన్ని ఎత్తివేసి ఇంటర్ విద్యార్థుల పొట్ట కొట్టాడని మండిపడ్డారు అలాగే యన్ ఇ పి నూతన విద్యా విధానం అంటూ జీవో నెంబర్ 117,77, తీసుకొచ్చి పాఠశాల విలీనాల ప్రక్రియతో విద్యార్థులను చదువులకు దూరం చేశాడు జగన్ మామయ్య అన్నారు, హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు ఏర్పాటు చేయలేని ప్రభుత్వంగా వైయస్సార్సీపి ప్రభుత్వం ఉందని అన్నారు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల,పాఠశాలలు ఫీజులు నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగా సమస్యలు 1, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి,ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలి,2, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి,3, డిగ్రీ విద్యార్థులకు తీసుకొచ్చిన మేజర్ మైనర్ సబ్జెక్టుల విధానాన్ని రద్దు చేయాలి,3,జీవో నెంబర్ 117 ,77 వెంటనే ఉపసంహరించుకోవాలి4, పెండింగ్ లో ఉన్న విద్య దీవెన వసతి దీవెన ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి,5, ఏకోపాధ్యాయ పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించాలి6, సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి, హాస్టల్ కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి,7,ధరలు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలి,అలాగే కుక్,కమాటి,వాచ్మెన్,పోస్టులు,భర్తీ చేసి, సమస్యలను పరిష్కరించాలన్నారు లేనిపక్షంలో ప్రభుత్వం గద్దెదించడానికి విద్యార్థులను చైతన్యం చేసి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు ఈ బంద్ కు సహకరించిన విద్యార్థులకు విద్యార్థి తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యాలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, నాయకులు షేక్ అల్లబకష్,బాకష్,జయకృష్ణ,హరిక్రిష్ణ,రామాంజినేయులు,టీఎన్ఎస్ఎఫ్, నాయకులు విల్సన్, బాబు,తదితరులు పాల్గొన్నారు

# మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయండి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి యస్. బి. అంజాద్ బాషా**



నంద్యాల మా ప్రతినిధి జూలై 25 విభారె న్యూస్ :-బనగానపల్లె నియోజకవర్గం సమగ్రాభివృద్ధిలో... అధికారులు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములై కలిసికట్టుగా చిత్తశుద్ధితో కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి యస్. బి. అంజాద్ బాషా పేర్కొన్నారు. మంగళవారం బనగానపల్లె పట్టణంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాలులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి యస్. బి. అంజాద్ బాషా గారి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, బనగానపల్లె శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, అన్ని శాఖల జిల్లా అధికారులు, డోన్, నంద్యాల ఆర్డీఓలు, సంబంధిత తాసిల్దార్లు, ఎంపీడీఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి యస్. బి. అంజాద్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నియోజకవర్గ స్థాయి సమీక్షలు నిర్వహించి పర్యవేక్షించాలని సూచించారని... ఈ మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 4 గంటల పాటు సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ సమస్యల పరిష్కారంపై అధికారులకు దిశా నిర్దేశం చేశామన్నారు. హౌసింగ్, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, జలవరులు, ఆర్ అండ్ బి, ఇళ్ల పట్టాలు, రెవెన్యూ, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగ సంస్థలు ఉపాధి హామీ, వైద్య ఆరోగ్యం, విద్య, స్త్రీ సంక్షేమం తదితర శాఖల పురోభివృద్ధిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇళ్ల పట్టాలు, హౌసింగ్ నిర్మాణాలపై ఎమ్మెల్యే సూచించిన అంశాలను నోట్ చేసుకొని నిర్ణీత కాల వ్యవధిలోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం కింద మాట ఇచ్చిన పనులన్నింటినీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్న సురక్షలో మ్యుటేషన్ దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

కుటుంబ తగాదాలు, కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులను మినహాయించి మిగిలిన భూ సమస్యలన్నింటిని రెవెన్యూ రికార్డుల ప్రకారం క్లియర్ చేయాలన్నారు. వైఎస్ఆర్ జలయజ్ఞం కింద పూర్తయిన బోర్లకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ అవుకు, కొలిమిగుండ్ల, బనగానపల్లె నియోజకవర్గంలో ఇళ్ల పట్టాలు అడుగుతున్నారని ఇంకా 15 వేల పట్టాలు మంజూరు చేయాలని సూచించారు. కొలిమిగుండ్ల మండలంలో 25 టీఎంసీల నీటి నిల్వకు మల్టీ పర్పస్ రిజర్వాయర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సీజన్ లో అవుకు, అలుగనూరు రిజర్వాయర్లకు పూర్తిస్థాయిలో నీటిని నింపి సాగుకు, త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. చాలా గ్రామాల్లో పందుల బెడద వుందని తరలింపుకు చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ భూ సమస్యలన్నీ రెవెన్యూ రికార్డుల మేరకు ఆన్లైన్ ద్వారా నిశితంగా పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఎస్సార్ బీసీ పరిధిలో బోగస్ పట్టాలు మంజూరు చేసిన వాటిపై పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే సూచించిన మేరకు మైనింగ్ ప్రాంతాల్లో మృతదేహాల పూడ్చివేతకు అవసరమైన మట్టి తరలింపుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. జల జీవన మిషన్ కింద మంజూరు చేసిన 79 పనుల్లో 18 పనులు పూర్తయ్యాయని మిగిలినవన్నీ వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. బనగానపల్లె శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని శాఖలకు సంబంధించిన పనుల గురించి సుదీర్ఘంగా చర్చించి చాలా సమస్యలకు పరిష్కారం తీసుకొచ్చామన్నారు.నియోజకవర్గ పరిధిలో మంజూరైన సచివాలయాలు, ఆర్బికేలు, హెల్త్ క్లినిక్స్ తదితరాలను త్వరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను సూచించారు. గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు కోరిన అంశాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి పనులను ప్రాధాన్యత పరంగా పూర్తి చేయాలన్నారు. అసైన్మెంట్ భూ పంపిణీ, ఇళ్ల పట్టాల మంజూరుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఆర్ అండ్ బి రోడ్లు, పంచాయతీ రోడ్ల మరమ్మతులు చేపట్టాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో అన్ని శాఖల జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, నంద్యాల, డోన్ ఆర్డీవోలు, నియోజకవర్గ మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ భవన నిర్మాణ పూర్తి చేయాలని - - ఎస్ ఎఫ్ ఐ నాయకుల ధర్నా.

నంద్యాల మా ప్రతినిధి జూలై 25 :- విభారె న్యూస్ :-నంద్యాల పట్టణంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిరంజన్ జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 8 కోట్ల రూపాయలతో నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ పనులు ప్రారంభించారు.




అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగునర్ర సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికి కూడా ఆ భవన నిర్మాణ పనులు చేపట్టలేదని మండిపడ్డారు. పాలిటెక్నిక్ చదవడానికి దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు హాస్టల్ లేక దగ్గరలోని ప్రైవేట్ హాస్టల్లో నెలకి 4000 రూపాయలు కట్టి హాస్టల్లో ఉంటున్నారు. ప్రైవేట్ హాస్టల్లో కూడా విద్యార్థులకు విశాలమైన గదులు లేక చిన్న చిన్న ఇరుకు గదులలోనే ఇరుక్కొని అక్కడ భోజనం బాలేకపోయినా దిక్కులేని పరిస్థితుల్లో విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారు. వెంటనే ఆ కళాశాల హాస్టల్ పనులు పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఇస్మాయిల్,అఖిల్, మహేష్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు..

# వర్షంలో కదం తొక్కిన దళిత క్రైస్తవులు





పెద్దకడబూరు జూలై25:( విభారె న్యూస్)పెద్దకడబూరు మండలం కంబళదిన్నే కలుకుంట జాలవాడి గ్రామాలు దళిత క్రైస్తవులు ఎమ్మిగనూరు లో జరిగిన శాంతి యుత రాలిలో పాల్గొని ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ లో కుకీ తెగ (క్రిష్టియన్లు) ప్రజల ప్రాణాలపై, మానాలపై, ఆవాసాలపై , ప్రార్థన మందిరాలపై బహిరంగంగా మతోన్మాద మైతి హంతక మూకలు కొనసాగిస్తున్న హింసకాండను నిరసిస్తూ... మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలో వేలాది మంది దళిత,క్రైస్తవులు శాంతియుత భారీ ర్యాలీ నిర్వహించారు. కలగొట్ల రోడ్డు ఎంబి చర్చి దగ్గర నుండి ప్రారంభమైన ర్యాలీని సీ.ఎస్.ఐ చర్చి ఫాదర్ చిన్న బాబు, ఎం.బి. సీయోను చర్చి పాస్టర్

**---మణిపూర్ హింసకాండకు నిరసనగా.. వేలాది మందితో శాంతియుత ర్యాలీ**



పీ.ఎం. ఆశీర్వాదములు ప్రార్థన చేసి ప్రారంభించారు. భారత రాజ్యాంగ నిర్మాత,డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నకు నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించి వైయస్సార్ సర్కిల్, గాంధీనగర్, శివ సర్కిల్, సోమప్ప సర్కిల్ మీదుగా మండల తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. కార్యక్రమం కమిటీ కన్వీనర్, ఎం.బి టెరిటోరియల్ డైరెక్టర్ నందవరం బండారి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగించారు. ర్యాలీ, ఆందోళన చేపడుతున్న సమయంలో ప్రారంభం మొ దులుకొని చివరివరకు భారీగా వర్షం కురిసినప్పటికీ సడలకుండా కదం తొక్కుతూ.. నేను సైతం అంటూ ప్లే కార్డులను ప్రదర్శిస్తూ...ముందుకు సాగారు. మణిపూర్ లో 289 చర్చిలను విద్వేషంతో.. విధ్వంసాలకు పాల్పడడమే కాకుండా ఇద్దరు మహిళలపై వాసవికంగా అత్యాచారం చేసి నగ్నంగా ఊరేగించడం 140 కోట్ల మంది భారతీయులకు తలవంపు అని పేర్కొన్నారు. కేంద్రం బాధ్యత వహించి మణిపూర్ లో మంటలు ఆపాలని కోరారు. మణిపూర్ హింసకాండ పై "సిట్" ఏర్పాటుచేసి దోషులను చట్టపరంగా శిక్షించి, దళిత, గిరిజన, ముస్లిం మైనార్టీ, క్రైస్తవులకు భద్రత కల్పించాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల తహసిల్దార్ కు అందజేశారు.ఈ కార్యక్రమం లో... ఎం.బి. టెరిటోరియల్ డైరెక్టర్ కదిరి కోట అనిల్ కుమార్,క్రిస్టియన్ అసెంబ్లీ చర్చి పాస్టర్ హెబినేజర్ పవిత్రన్, ఆర్.సి.యం.చర్చి ఫాదర్ చిన్నప్ప, పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ యోహాను, పాస్టర్లు ఎలీషా, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, రూబెన్, జాన్ సామ్యూల్, గుడికల్లు బాలసుందరం, యం. లాజరస్,ఆశేర్ భూషణ్ లతో పాటు అడ్వకేట్ యస్. ఆనంద్,ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి మల్లెలల్ప్రుడ్ రాజు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్. దేవసహాయం, డా.బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగ,జమాతే ఇస్లామిక్ హిందూ నాయకులు చాంద్ భాషా, లాల్ కోట ఖదిర్ భాష, ముల్లా ఇస్మాయిల్, అడ్వకేట్ ఎం.హిజ్కియా, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా నాయకులు కదిరికోట వెస్లీ సునీల్, కొమ్మినేని భోజరాజు, కదిరికోట సుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీ మటన్ పంచినా ఓడిపోయా : నితిన్ గడ్కరీ

నాగ్‌పూర్: కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయ నాయకులు ప్రజల విశ్వాసం, ప్రేమను చూరగొంటే బ్యానర్లు, పోస్టర్లు లేకుండానే ఎన్నికల్లో గెలవచ్చన్నారు.గతంలో ఓ ఎన్నికలో తాను కేజీ మటన్ పంచినా ఓడిపోయానని చెప్పారు. నాగ్‌పూర్‌లో మహారాష్ట్ర స్టేట్ టీచర్స్ కౌన్సిల్ ఇటీవల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. గతంలో తనకు ఎదురైన అనుభవాన్ని పంచుకున్నారు.'ఎన్నికల సమయంలో కొంతమంది పోస్టర్లు వేసి, తాయిలాలను పంచి గెలుస్తారు. అటువంటి వ్యూహాలను నేను నమ్మను. గతంలో ఓసారి అటువంటి ప్రయోగం చేసి చూశా. ఓటర్లకు కిలో చొప్పున మటన్ పంపిణీ చేశా. కానీ, ఆ ఎన్నికల్లో మేం ఓడిపోయాం. అటువంటి వాటితో ఏమీ ప్రయోజనం ఉండదు. ఓటర్లు ఎంతో తెలివైన వారు. ఎవరికి ఓటేయాలో వారికి తెలుసు. రాజకీయ నాయకులు ప్రజల నమ్మకాన్ని సంపాదిస్తే.. ఇలా డబ్బులు పంచడం, తాయిలాలు ఇవ్వడం, బ్యానర్లు, పోస్టర్లపై ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదు" అని గడ్కరీ అన్నారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురిచేయడానికి బదులు.. ప్రజల్లో విశ్వాసం పెంపొందించడం, వారి ప్రేమను చూరగొనే ప్రయత్నం చేయాలని సూచించారు.



# సంపాదకీయం

బుధవారం 26-07-2023

## మహానగరాలకు ఏమైంది

ఎటు చూసినా కాలువలు, వాటి మీదుగా పడవల్లో సాగే వ్యాపారం.. చూడ్డానికి చాలా ఆహ్లాదకరంగా అనిపించే వాతావరణం ఇటలీలోని వెనీస్ నగరానికి సొంతం. భారత్‌లోని అనేక నగరాలు ఇప్పుడు వెనీస్‌తో పోటీపడుతున్నాయి. చిన్నపాటి వర్షానికే రహదారులు కాలువల్లా మారిపోతున్నాయి. కాకపోతే వెనీస్‌లో కాలువలే మార్గాలుగా ఉంటాయి కాబట్టి నీటిలో నడిచే పడవలు, మరబోట్లను వినియోగిస్తుంటారు. భారత నగరాల్లో వర్షం పడ్డప్పుడు మాత్రమే కాలువల్లా మారతాయి కాబట్టి పడవల వినియోగం లేదు. కార్లు, ఇతర వాహనాలే పడవల మాదిరిగా మారిపోయి వర్షపు నీటి వరద ప్రవాహంలో కొట్టుకుపోతుంటాయి. ఇన్నాళ్లు సరైన పట్టణ ప్రణాళిక (అర్బన్ ప్లానింగ్) లేని మెట్రో నగరాల్లో మాత్రమే ఈ పరిస్థితి ఉందనుకుంటే.. తాజాగా గుజరాత్ జునాగఢ్‌లో సంభవించిన వరద బీభత్సం దేశంలోని ద్వితీయ శ్రేణి నగరాలు కూడా ఇందుకు మినహాయింపు కాదని చెబుతోంది. అసలు వర్షం నగరాల పాలిట శాపంగా ఎందుకు మారుతోంది? గతంలో ఎప్పుడూ లేని రీతిలో అతి తక్కువ వ్యవధిలో అత్యధిక వర్షపాతాన్ని అందజేస్తున్న వాతావరణ పరిస్థితులే కారణమంటూ ప్రకృతిపైకే నింద నెట్టేస్తే సరిపోతుందా?ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు.. చివరకు వర్షాలు అంతగా ఉండని దేశ రాజధాని న్యూఢిల్లీ సైతం వరదలో మునిగి తేలుతోంది. గత రెండున్నర దశాబ్దాల్లో ముంబై (2020), చెన్నై (2018), హైదరాబాద్ (2000 మరియు 2020), బెంగళూరు (2017), సూరత్ (2006), కోల్‌కతా (2007), పూణే (2019) మొదలైన అన్ని మెట్రో నగరాలు భారీ వర్షాల కారణంగా నీట మునిగాయి. కేవలం మెట్రో నగరాలే కాదు, దేశంలోని పట్టణ ప్రాంతాలన్నీ గట్టి వర్షం పడితే నీట ముంపునకు గురవుతున్నాయి. పట్టణ వరదలు పూర్తిగా మానవ తప్పిదాలని, సమర్థవంతమైన వర్షపు నీటి నిర్వహణ, ప్రణాళికతో వరదలను నివారించవచ్చని మనం మర్చిపోయినట్టు కనిపిస్తోంది. దేశ రాజధాని నగరంలో ప్రవహించే యమునా నది ఇప్పటికీ ప్రమాదకర స్థాయికి మించి ప్రవహిస్తోంది. అందులో కలిసే హిండన్ ఉపనది కూడా వరదతో ఉరకలెత్తుతోంది. యమునా నది చరిత్రలోనే ఎప్పుడూ లేనంత గరిష్ట ఎత్తుకు వరద ప్రవాహం చేరుకుంది. ఇప్పటి వరకు 1978లో నమోదైన 207.49 మీటర్లే ఆల్ టైమ్ హై రికార్డ్ అనుకుంటే, తాజాగా సంభవించిన వరద గరిష్టంగా 208.66 మీటర్ల ఎత్తుకు చేరుకుంది. దాంతో ఎర్రకోట, మహాత్మ గాంధీ సమాధి ఉన్న రాజ్‌ఘాట్, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు కల్గిన ఐటీవో ప్రాంతం సహా అనేక ప్రాంతాలు వరదలో మునిగిపోయాయి. ఈ రుతుపవనాల సీజన్‌లో ఉత్తర, పశ్చిమ భారతదేశం అంతటా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలకు ఉత్రేరకంగా ఉత్తరాది రాష్ట్రాల్లో పశ్చిమదిశ గాలులు తోడవుతుండగా, దక్షిణాదిన ఉన్న భారత ద్వీపకల్పంలో ఆవర్తనాలు, అల్పపీడనాలు తోడవుతున్నాయి. ఫలితంగా కుండపోత వర్షాలతో తక్కువ సమయంలో భారీ వర్షపాతం నమోదవుతోంది. ఉత్తరాదిన ఉత్తర్ ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, రాజస్థాన్, జమ్మూ మొదలైన రాష్ట్రాల్లో వరద పరిస్థితులు ఏర్పడ్డాయి. వందల కోట్ల రూపాయలు విలువ చేసే ఆస్తులు జలసమాధి అయ్యాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే ఈ సీజన్ వరదల్లో 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ప్రకృతి వైపరీత్యాల వంటి పరిస్థితులు ఏర్పడి భారీ వర్షాలు కురిసినప్పుడు వరద పోటెత్తడం సహజమే. అయితే దేశంలోని పట్టణ ప్రాంతాల్లో సంభవించే వరదలకు కేవలం వైపరీత్యాలు మాత్రమే కారణం కావడం లేదు. ఈ వరదలు పట్టణ ప్రణాళికపై సవాల్ విసురుతున్నాయి. అభివృద్ధిలో పట్టణీకరణను వేరు చేసి చూడలేం. అయితే పట్టణీకరణలో క్రమబద్ధత లేకుండా పోయింది. సాంకేతిక విజయాల వేగంతో సమానంగా మన పట్టణ యంత్రాంగం అభివృద్ధి చెందడం లేదని స్పష్టమవుతోంది. ప్రపంచ స్థాయి నగరాలను నిర్మించడానికి ఉపయోగించే భూమిని వైపరీత్యాలను సైతం తట్టుకునేలా సిద్ధం చేయడంలో ప్రభుత్వాలు విఫలమవడమే కాదు, ఘన వ్యర్థాల నిర్వహణ, మురుగునీటి వ్యవస్థల్లో కూడా సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఏ నగరానికైనా ముందస్తు పట్టణ ప్రణాళిక (టౌన్ ప్లానింగ్) చాలా అవసరం, కీలకం. కానీ దేశంలో ఎక్కడ చూసినా అత్యంత నిర్లక్ష్యానికి, అవినీతికి నిలయమైన వ్యవస్థ ఏదైనా ఉందంటే అది పట్టణ ప్రణాళిక విభాగమే. పెరుగుతున్న నగర జనాభాకు తగిన ఆవాసాలను ప్రణాళికబద్ధంగా నిర్మించడం అనేది దేశంలోని చండీగఢ్ వంటి కొన్ని కేంద్ర పాలిత ప్రాంతాల్లో తప్ప మరెక్కడా కనిపించదు. ఫలితంగా వర్షపు నీరు ఎలాంటి ఆటంకాలు లేకుండా నగరం బయటకు వెళ్లే అవకాశం లేకుండా పోయింది. వరదలు ప్రత్యక్షంగా మానవ, పశు సంపదకు ప్రాణనష్టాన్ని కల్గించడంతో పాటు ఆస్తినష్టాన్ని కూడా కలుగజేస్తున్నాయి. పరోక్షంగా ఆయా నగరాల్లో ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా ప్రభావితమవుతోంది. 2017లో బెంగళూరులో సంభవించిన వరదలు కేవలం ఐటీ సెక్టార్‌లో రోజుకు రూ. 200 కోట్ల నష్టాన్ని కల్గించాయని అంచనా వేశారు. ప్రణాళిక లేని పట్టణీకరణ కారణంగా కొండలు, అడవులు, సహజ ప్రవాహాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. వర్షపు నీటిని ఎలాంటి ఆటంకాలు లేకుండా నగరం బయట నదుల్లోకి తీసుకెళ్లి కలపాల్సిన వర్షపు నీటి నాలాలపై, చెరువులపై రాత్రికి రాత్రే కాలనీలు ప్రత్యక్షమైపోతున్నాయి. మురుగు నీటి పారుదల వ్యవస్థల నిర్వహణ కూడా సరిగా ఉండడం లేదు. వాటిలో చెత్త పేరుకుపోవడం వంటి కారణాల వల్ల కూడా వర్షపు నీరు నిలిచిపోయి వరద ముంపు ఏర్పడుతోంది. అందుకే పట్టణ ప్రాంతాల్లో సంభవించే వరదలకు మానవ తప్పిదాలే కారణమని స్పష్టమవుతోంది. పట్టణాల వరదలతో సమస్య ముగిసిపోలేదు. ప్రస్తుతం భారత జనాభాలో 35 శాతం మంది నగరాల్లో నివసిస్తున్నారు. 2050 నాటికి మన జనాభాలో దాదాపు 60 శాతం మంది గ్రామాల వీడి నగరాలకు వలసపోతారని అంచనా లున్నాయి. ఇప్పటికే పట్టణ ప్రాంతాలు పెరిగిన పట్టణీకరణతో తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి. ఇప్పటికే?నా శాస్త్రీయ౦ంగా, ప్రణాళికాబద్ధంగా నగరాలను తీర్చిదిద్దకపోతే మరిన్ని తీవ్రమైన సవాళ్లను ఎదుర్కోక తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాబోయే దశాబ్దంలో ఉష్ణోగ్రతల పెరుగుదల కారణంగా, భారత ఉప ఖండం సహా ఆగ్నేయాసియాలో తరచుగా వరదలు సంభవిస్తాయని ప్రపంచ బ్యాంక్ నివేదిక సూచించింది. ఈ నివేదికను ఏ ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకున్నట్టు కనిపించడం లేదు. పట్టణ ప్రణాళిక అనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక వ్యాపారంగా మారిపోయింది. ఇందులో రాజకీయ జోక్యాన్ని తగ్గించి శాస్త్రవేత్తలు, పట్టణ ప్రణాళికదారులకు వదిలేయాలి. బ్యూరోక్రసీ కఠినంగా వ్యవహరించాలి. పట్టణ సామర్థ్యం, ఒక నగరం అందుబాటులో ఉన్న నీటి వనరులు, ఇతర వనరుల లభ్యత, రోడ్లు భరించగలిగే ట్రాఫిక్ భారంతో పాటు, శాస్త్రీయమైన, తీవ్రమైన అధ్యయనం చేయాలి. నగరాల మాస్టర్ ప్లాన్‌లలో తరచుగా మార్పులు గందరగోళాన్ని పెంచుతున్నాయి. మాస్టర్ ప్లాన్‌లు ట్యాంపర్ ప్రూఫ్‌గా ఉండాలి. మార్పులు అనివార్యమైతే శాస్త్రీయ అధ్యయనం ద్వారానే అవి జరగాలి. అధిక వర్షాలు, నదీ ప్రవాహాలను పూర్తిగా నియంత్రించలేనప్పటికీ, మన నగరాల ప్రణాళికలో ప్రగతిశీల శాస్త్రీయ విధానాలను అమలుచేయనంత కాలం వరదలు ఏదో ఒక నగరంలో విధ్వంసం సృష్టిస్తూనే ఉంటాయి. ఆ విధ్వంసాలు ఒక్కోసారి నేరుగా ప్రజల ప్రాణాలు బలిచేస్తాయి. లేదంటే ఆర్థికంగా చంపేస్తాయి.

# రైతాంగ సమస్యలపై రెండవ దశ పోరాటానికి సిద్ధం కండి



కర్నూలు, జులై 25విభారె న్యూస్ : కర్నూలు జిల్లా రైతు సంఘాల సమన్వయ కమిటీ సమావేశం కార్మిక కర్షక భవన్లో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ ప్రభాకర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి హాని కలిగించే మూడు వ్యవసాయ చట్టాలను, ఎలక్ట్రిసిటీ 2020 ని రద్దు చేయాలని, పంటలన్నిటికీ స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన విధంగా సమగ్ర పంట ఉత్పత్తి వేయానికి 50 శాతం కలిపి ఎం ఎస్ పి నిర్ణయించాలని,పంట రుణాలను మాఫీ చేయాలని 500 రైతు సంఘాలు సంవత్సరం పైగా పోరాడిన లెక్కచేయని, ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా మలిదశ పోరాటం ప్రారంభించాల ని కే ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు జూలై నెల 13వ తేదీ సంయుక్త కిసాన్ కేంద్ర కమిటీ మరియు సెంట్రల్ ఐక్యవేదిక పెల్లిలో సమావేశమై కార్మికులు కర్షకుల

### ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి పిలుపు

డిమాండ్లను సాధించేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన తెలిపారు మోడీ ప్రభుత్వ రాజ్యాంగ వ్యతిరేక ప్రజాస్వామ్యకు నిర్ణయాలను రాష్ట్రాల హక్కులను పరిహసిస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం లౌకికత్వానికి భంగం కలిగిస్తూ సమాజంలో విద్వేష భావనను పెంపొందించి విభజించేందుకు అనుసరిస్తున్న విధానాల పట్ల నిరసనను వ్యక్తపరిచే సామాజిక ఉద్యమకారులను పౌరహక్కుల నాయకులు న్యాయవాదులను పత్రికల ఎడిటర్లను జర్నలిస్టులను ప్రతిపక్ష నాయకులను మేధావులను దళిత ఆదివాసీ మైనార్టీ వర్గాల నాయకులతో సహా అనేక మందిని ఉప చట్టం లాంటి కేసులు బనాయించి సంవత్సరాలపాటు బెయిల్ రాకుండా అత్యంత నిరంకుశంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా గౌతమ్ అదానీ ముఖేష్ అంబానీ వంటి ఆశ్రిత కార్పోరేట్లకు అమ్మి వేస్తూ ఉందని కోల్ , ఐరన్ గనులు దేశంలో పుష్కలంగా ఉన్న స్టీల్ ప్లాంట్ కు కేటాయించకుండా నష్టాలకు కారణమవుతూ 22 వేల ఎకరాల భూమితో సహా మూడు లక్షల కోట్ల విలువ చేసే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను కారు చౌకగా నూరు శాతం అమ్మి వేసి దానికి మోడీ ప్రభుత్వం నిర్ణయించిందని ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణ జరిగితే ఉద్యోగ కల్పనకు లోటు ఏర్పడుతుందని ఆయన విమర్శించారు ప్రజా వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలను సమైక్యంగా తిప్పి కొట్టాలని కోరారు అందుకు నాందిగా జరిగేటువంటి సంయుక్త కిసాన్ మోర్చా నిర్వహిస్తున్నటువంటి రాష్ట్ర సదస్సుకు రైతాంగాన్ని రైతు నాయకులను పెద్ద ఎత్తున హాజరైటట్టు కృషి చేయాలని ఆయన కోరారు రాష్ట్ర సదస్సు సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాల్గొన్నారు కె ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం సీనియర్ నాయకులు బస్తిపాడు రామకృష్ణారెడ్డి రైతు కూలీ సంఘం నాయకులు మల్లికార్జున, ఏ ఐ కె కె ఏం ఎస్ నాయకులు ఖాదర్ అఖిలభారత రైతు స్కూల్ ఈ సంఘం నాయకులు నరసింహులు నాయకులు అల్లప్ప ఏపీ రైతు సంఘం నాయకులు శ్రీనివాసరావు రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న ఏపీ రైతు సంఘం నాయకులు కృష్ణ జి ఆంజనేయులు అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు వెంకటేశులు తదితరులు మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా స్థిరీకరణ ఆయకట్టుకు

సాగునీరు ఇస్తూ గోనెగండ్ల మండలానికి త్రాగునీరు సాగునీరు ఇవ్వాలని కల్తీ విత్తనాలు అరికట్టి రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని బీమా పరిహారం నష్టపోయిన పంటలన్నిటికీ ఇవ్వాలని పరిశ్రమల కొరకు మరియు ఆరు లైన్లు నాలుగు లైన్లు రోడ్డు కొరకు భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని ఇటువంటి రైతాంగం ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై జిల్లాలో రైతు సంఘాలన్నీ సమన్వయ కమిటీగా ఏర్పడి రాబోయే కాలంలో రైతులందరినీ సంఘటితపరిచి పోరాటానికి సిద్ధం కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ కర్నూలు లో విజయవంతం



కర్నూలు, జులై 25విభారె న్యూస్ : రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసన్తూ ఏఐఎస్ఎఫ్,ఏఐఎస్ఏ,టిఎన్ఎస్ఎఫ్,ఎన్ఎస్ యూఐ విద్యార్థి సంఘాలు తలపెట్టిన బంద్ కర్నూలు లో బంద్ విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఈ.శ్రీరాములు గౌడ్,ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు జనార్ధన్ లు తెలిపారు. మంగళవారం నగరంలోని విద్యాసంస్థల బంద్ నిర్వహించి, అనంతరం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగం మరింత అజ్ఞానంలోకి నెట్టబడిందని అన్నారు. అధికారంలోకి రాకముందు విద్యార్థుల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమని అనేక మాయ మాటలు చెప్పి,నేడు విద్యార్థులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని ఎత్తివేసి, విద్యార్థుల కడుపులు మాడ్చారని అన్నారు. గతంలో ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వమే

### స్వచ్ఛందంగా బంద్ పాటించిన ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు
### బంద్ కు సహకరించిన విద్యాసంస్థల యాజమాన్యాలకి ధన్యవాదాలు

పాఠ్యపుస్తకాలు అందజేస్తే, నేడు జగన్మోహన్ రెడ్డి గారు బయట కొని చదువులు చదవాల్సిన దుస్థితి ఏర్పరిచారని విమర్శించారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, వాటితో పాటు సన్నబియ్యాన్ని సరఫరా చేస్తామని అనేక సభల్లో వాగ్దానాలు చేసి, నేడు వాటి ఊసే ఎత్తకపోవడం బాధాకరమని అన్నారు. అంతేకాకుండా నాడు నేడు ద్వారా సంక్షేమ వసతి గృహాలను అభివృద్ధి చేస్తామని, చివరికి చేతులెత్తేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనేక ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయడంలో జగన్మోహన్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. జీవో నెంబర్ 117 ను తీసుకొని వచ్చి, పాఠశాలల విలీన ప్రక్రియను ప్రారంభించారని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి చేస్తామని నేడు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి స్వయంగా సహకరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో బోధన బోధనేతర పోస్టులు అనేకంగా ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. కర్నూల్ నగరంలో స్వచ్ఛందంగా బంద్ ను పాటించిన ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాలను కలుపుకొని సీఎం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ బంద్ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న, ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్, నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, మునిస్వామి నాయకులు విజయ్, అశోక్,అనిల్,వీరాంజ నేయులు, ఏఐఎస్ఏ నగర కార్యదర్శి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు. రాయలసీమ యూనివర్సిటీలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పోలీసుల వాగ్వాదం. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ బందులో భాగంగా వర్సిటీలో తరగతులను బహిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు విన్నపిస్తే వీసీ, యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇచ్చి, ఏఐఎస్ఎఫ్ నాయకులతో పోలీసులు వాగ్వాదానికి దిగారు. కొంత సమయానికి పోలీసులు వెళ్లి,తరగతులను బహిష్కరిస్తే, విద్యార్థులను పంపించారని వారు తెలిపారు.

# మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి.-- సిపిఐ డిమాండ్

నంద్యాల మా ప్రతినిధి జూలై 25 విభారె న్యూస్ :-మణిపూర్ రాష్ట్రంలో మహిళలలను నగ్నంగా ఊరేగించిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని, మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లను అరికట్టాలని,బీజేపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి,రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని సంజీవనగర్ గేట్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహం ఎదుట సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు భూముని శ్రీనివాసులు అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏ సుబ్బరాయుడు మాట్లాడుతూసుప్రీంకోర్టు సుమోటోగా కేసు తీసుకున్నప్పటికి దుండగులను




ఇంతవరకు కఠినంగా శిక్షించకుండా కాలయాపన చేస్తుందని, నిందితులను కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్పకుండా సుప్రీంకోర్టు తక్షణవే న్యాయవిచారణ జరిపి దుండగులను ఉరితీయాలని రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో ఈ సంఘటన ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని హింసను రెచ్చగొట్టడానికి మత సంఘర్షణలో మహిళలను ఒక పావుగా వాడుకోవడం దారుణమని ఇది మానవ హక్కుల ఉల్లంఘించడమేనని యావత్ దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలు మహిళా సంఘాలు ఆందోళన చేసినప్పటికీ దుండగులను కఠినంగా శిక్షించకపోవడం ఎంతవరకు సమంజసమని, పార్లమెంటు సమావేశాల్లో ప్రతిపక్షాలు న్యాయావిచారణ జరిపించాలని ఆందోళన చేసినప్పటికీ పార్లమెంట్ లో ప్రధానమంత్రి న్యాయవిచరణ చెయ్యకపోవడం దుర్మార్గమైన చర్య అని ఇద్దరు మహిళలను అత్యాచారం చేసిన దుండగులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేయకుండా వారిని ఉరితీయాలని హెచ్చరించారు లేని పక్షంలో బాధితులకు న్యాయం జరిగే వరకూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో దానం రంగయ్య రవికుమార్ హుస్సేన్ భాషఈశ్వరమ్మ సుబ్బమ్మ హుసేబీ రాజేశ్వరి ఓబులమ్మ వరలక్ష్మి పకీరమ్మ రహీం బేగంరామాంజనేయులు ముస్కర్ భాష నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి నగర్ సొసైటీ పై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించాలి

### --సీపీఐ జిల్లా నాయకుల డిమాండ్

నంద్యాల మా ప్రతినిధి జూలై 25 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ సొసైటీలో జరుగుతున్న అవకతవకలపై జిల్లా కలెక్టర్ గారు సమగ్ర విచారణ జరిపించి సొసైటీ నిజమైన సభ్యులకు. బాధితులకు అండగా వారికి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ సొసైటీ 1970 లో 64 ఎకరాలలో కొంత మంది సభ్యులతో సొసైటీ ఏర్పడడం జరిగింది అప్పట్లో ఆ స్థలాలలో ఇల్లు నిర్మించుకోవాలంటే దొంగల భయంతో వేసుకోలేదని అనంతరం సలీం నగర్ చుట్టుపక్కల ప్రాంతాలన్నీ అభివృద్ధి చెందడంతో ఆ స్థలాల రేట్లు పెరిగడము వల్ల సొసైటీలోని కొంతమంది సభ్యులు ఆ స్థలాలపై కన్ను కుట్టి సభ్యులను తారుమారు చేసి ఎక్కువ రేట్లకు అమ్ముకోవడం జరగడం దుర్మార్గమని అన్నారు. నంద్యాల జిల్లా అయిన తర్వాత పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు స్థలాలు రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆయా అధికార పార్టీ నాయకుడు భూములను కబ్జాలు చేయడం తన పేరు రిజిస్టర్ చేసుకోవడం జరిగింది. పద్మావతి నగర్ లోని కేసీ కెనాల్ పొలంబోకు భూములు కూడాఆయా స్థలాల్లో ఉన్న యజమానులు కబ్జాలకు చేసుకున్నారని గత కొన్ని నెలలు కిందట సిపిఐ ఆధ్వర్యంలో కెసి కెనాల్ పోరంబోకు భూముల లో ఎర్రజెండాలు పాతి భూ పోరాటం నిర్వహించి పేదలు ఆధీనంలో గుడిసెలు వేయడం జరిగింది. కొంతమంది కేసీ కెనాల్ పోరంబోకు భూములలో పట్టాలు తెచ్చుకొని అమ్ముకుంటున్నారని కావున జిల్లా కలెక్టర్ గారు పద్మావతి నగర్ లో ఉన్న భూములపై సమగ్ర విచారణ జరిపించి పద్మావతి నగర్ కెసి కెనాల్ పో రంబోకు భూములలో నివాసం ఏర్పాటు చేసుకున్న వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు.



## తిరుమల ఘాట్ రోడ్డులో ప్రమాదం

### రెండు కార్ల ఢీ?ఆరుగురికి గాయాలు

తిరుమలతిరుమల ఘాట్ రోడ్లలో వరున రోడ్డు ప్రమాదాలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా మంగళవారం నాడు రెండోవ ఘాట్ రోడ్డులో గోవింద మలుపు సమీపంలో ఒక కారు అదుపుతప్పి రైలింగ్ ఢీ కొంది. కారు టైర్ పంచర్ అయ్యి తిరుగుతూ రోడ్డుపైకి వచ్చిన కారును వేగంగా మరో కారు ఢీ కొంది. ఘటనలో ఆరుగురు భక్తులకు గాయాలు అయ్యాయి. విజయవాడకు చేందిన ఇద్దరు వృద్దులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని పోలీసులు తిరుమల ఆశ్వినీ ఆసుపత్రి కి తరలించారు. అతివేగమే ప్రమాదం కు కారణంగా గుర్తించారు. తిరుపతి నుండి తిరుమల శ్రీవారి దర్శనానికి వస్తుండగా ప్రమాదం జరిగింది

## సినీ హీరో సుమన్ ప్రశంసలు అందుకున్న మంథని షోటోకాన్ కరాటే విద్యార్థులు

మంథని సినీ హీరో సుమన్ తల్వార్ నుండి మంథని షోటోకాన్ కరాటే విద్యార్థులు ప్రశంసలు అందుకున్నారు. సోమవారం హైదరాబాద్ లో జరిగిన జపాన్ కరాటే అసోసియేషన్, షోటోకాన్ కరాటే బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో మంథని షోటోకాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమి పెద్దపల్లి జిల్లా చీఫ్ ఇనిస్ట్రక్టర్ కొండ్రా నాగరాజు ఆధ్వర్యంలో మంథనికి చెందిన 7గురు విద్యార్థులు పాల్గొని అత్యధిక ప్రతిభ ను కనబరచి బ్లాక్ బెల్ట్ సాధించారు. గత ఏడు సంత్సరకాలంగా షోటోకాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమి లో శిక్షణ పొందుతూ బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులు దొంతుల సాయి దివ్య తేజస్విని, బీర ఆదిత్య తేజ, కంకనాల పవన్, చిధరపు మని దీపిక, దేవన్ష్, వడ్ల కొండ శ్రీ విన్య, మిట్ట ఆశ్విత ల గ్రేడింగ్ టెస్టు పర్యవేక్షణ గా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చీఫ్ ఎగ్జామినర్ షియాన్ రాపోలు సుదర్శన్, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ నూకల బానయ్య లు పర్య వేక్షినీచారు. బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్టు కి ముఖ్య అతిథిగా షోటోకాన్ కరాటే చైర్మన్ సినీ హీరో సుమన్ తల్వార్ చేతుల మీదుగా విద్యార్థులందరికీ సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సినీ హీరో సుమన్ మాట్లాడుతూ కరాటే వలన విద్యా ర్థులలో ఆత్మ స్థైర్యం, ఆత్మ రక్షణ, భౌతిక మరియు మానసిక ఒత్తిడిని, దృఢత్వం, క్రమశిక్షణ, పెంపొంది ంచే విధంగా ఉంటుంద న్నారు. ముఖ్యంగా ఈ రోజుల్లో అమ్మాయి లపై జరుగుతున్న దాడుల ను అరికట్టవచ్చు అని తెలిపారు. బ్లాక్ బెల్ట్ పొందిన విద్యార్థులను సీనియర్ కరాటే మాస్టర్ పర్ష బక్కయ్య, శంకర్ గౌడ్ లు అభినందించారు.

## కన్నాపై అంబటి మండిపాటు

విజయవాడటిడిపి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారా యణపై రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు నిప్పులు చెరిగారు. రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని కన్నా లక్ష్మీనారాయణ దూ షించడం సరికా దని, ఎవరి మీదా పోలీసులు అన్యా యంగా కేసులు పెట్టడం లేదన్నారు. టీడీపీలోకి రావాల ని కన్నా లక్ష్మీనారా యణ తన కార్యకర్తల వెంటపడు తున్నారని మండపడ్డారు. ఎవరి మీదా అక్రమ కేసులు పెట్టాల్సిన అవసరం తమ ప్రభుత్వానికి లేదని చెప్పా రు.నువ్వు ఏమైనా పెద్ద వస్తాదువా.. బిచ్చగాడివి అని తీవ్రంగా విమర్శించారు. తన మాట వినలేదని డీఎస్పీ, ఎస్పీపై కన్నా లక్ష్మీనారాయణ బురద జల్లుతున్నాడ న్నారు. బూతులు కన్నాకు గిన్నిస్ బుక్ రికార్డ్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు. చంద్ర బాబును తిట్టిన విషయం మర్చిపోయా వా?.. చిరంజీవికి ఓట్లు వేసినం దుకు కాపులను నువ్వు తిట్టలేదా? అని కన్నాను అంబటి రాంబాబు ప్రశ్నించారు.

# మళ్లీ గన్నవరం లొల్లి

విజయవాడ, జూలై 25, అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వరుసగా నియోజకవర్గ పంచాయతీలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే రామచంద్రాపురం నియోజకవర్గంలో రాజ్యసభ సభ్యుడు, మంత్రి కి మద్య విభేదాలు రచ్చకెక్కాయి. తాజాగా గన్నవరం ఎపిసోడ్ కూడా అధికార పార్టీలో తెర మీదకు వచ్చింది గన్నవరం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు స్దానిక శాసన సభ్యుడు వల్లభనేని వంశీకి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తున్నారు. ఇప్పటి కే ఈ వ్యవహారం పై స్వయంగా ముఖ్యమంత్రి జగన్ కూడ ఆరా తీశారు. వల్లభనేని వంశీకి సీటు ఇస్తామని పార్టీ నాయకత్వం స్పష్టం చేసింది. అయితే వంశీ కి సీటు ఇవ్వటం పై గన్నవరంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. స్దానిక నాయకులు దుట్టా రామచంద్రరావు, యార్లగడ్డ వెంకటరావు వంశీకి వ్యతిరేకంగా మరో సారి సమావేశం అయ్యారు. వంశీకి ఎట్టిపరిస్దితుల్లో మద్దతు ఇచ్చే ప్రసక్తి లేదని, వైఎస్ఆర్ కాంగ్రెస్ స్థానిక నాయకత్వం కుండబద్దలు కొట్టి చెబుతోంది. అయితే గన్నవరం నియోజకవర్గం సీటు తనదేనని శాసన సభ్యుడు వల్లభనేని వంశీ చెబుతున్నారు. గతంలో ముఖ్యమంత్రి జగన్ తనకు స్వయంగా హామీ ఇచ్చారని చెబుతున్నారు. అయి తే స్దానిక నాయకత్వం పార్టీ కి వ్యతిరేకంగా కార్యకలాపాలను నిర్వ హించటం సమంజసం కాదని వంశీ గతంలో బహిరంగంగా వ్యాఖ్యానించారు. అయితే తెలుగు దేశం పార్టి టిక్కెట్ పై గెలిచిన వంశీ, ఎన్నికల తరువాత పార్టీ మారి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టిలో చేరటం తో వివాదానికి కారణం అయ్యింది. వంశీకి సీటు ఇస్తే ఎట్టి పరిస్దితుల్లో తాము సహకరించేది లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా హెచ్చరికలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో పార్టీల్లో నేతల మధ్య విభేదాలు బయట పడట కామన్ గా జరుగుతుంటాయి. అయితే అధికార పార్టీలో గ్రూపుల గోల ఇంకాస్త ఎక్కువగా ఉంటుంది. అటు మంత్రి జయరాం నియో జకవర్గంలో కూడ అదే సీన్ కనిపిస్తోంది. కపట్రాళ్ల బొజ్జమ్మ మంత్రి నిర్వహించే కార్యక్రమాలకు దూరంగా ఉండటం పార్టీలో చర్చకు దారితీసింది. ఇటీవలే కపట్రాళ్ళ ఫ్యామిలీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఇలా వరుసగా వివాదాలు నెలకొంటున్న నేపథ్యంలో పార్టీలో పరిస్దితలు పై అధి నాయకత్వం ప్రత్యేకంగా శ్రద్ద పెట్టింది. పార్టీ నాయకత్వం కూడా ఆయా నియోజకవర్గాల పరిస్దితులు పై ఎప్పటికప్పుడు నివేదికలను తెప్పి స్తోంది. ఐ ప్యాక్ టీం లతో పాటుగా, ప్రైవేట్ సర్వేల ద్వారా కూడ నియో జకవర్గాల రిపోర్ట్ లను తెప్పిస్తున్నారు. అధికార పక్షంలో ఉన్నప్పటికి నాయకులు చివరి క్షణంలో, సీటు కోసం పార్టీని ఇరకాటంలోకి నెట్టటం సీఎం జగన్ సీరియస్ గా ఉన్నారని అంటున్నారు. కొంత మంది నేతల్ని వదులుకోవడానికైనా సిద్ధమేనని జగన్ సంకేతాలు పంపుతున్నారని చెబుతున్నారు.

# చైర్మన్ రేసుకు చాంతాండంత లిస్ట్

తిరుమల, జూలై 25, ప్రపంచంలో అతి పెద్ద ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహణకు ఏపీ ప్రభుత్వం పాలకమండలిని నియమిస్తూ ఉంటుంది. టీటీడీ పాలక మండలిలో ఛైర్మన్ పదవి నుండి పాలక మండలి సభ్యులుగా బాధ్యత నిర్వర్తించేందుకు రాజకీయ నాయకుల నుండి, బడా పారిశ్రామిక వేత్తల వరకూ భారీగా పోటీ పడుతుంటారు. ఇందుకోసం కేంద్ర రాజకీయ ప్రముఖుల వద్ద నుండి సైతం సిఫార్సులు చేయిస్తూ ఉంటారు. వైకుంఠ వాసుడి సేవ చేసే భాగ్యం దక్కితే చాలు ఎన్నో జన్మల పుణ్యఫలంగా భావిస్తూ ఉంటారు. అలాంటిది శ్రీ వేంటేశ్వరుడిని అతి దగ్గరగా సేవ చేసే భాగ్యంతో పాటుగా, అతి సమీపంగా స్వామి వారి చూసి తరించే భాగ్యం లభించడమంటే వారి జన్మ సార్ధకం అయినట్లే. అందుకే టీటీడీ పాలక మండలి పదవులకు దేశంలో ఏ పదవీకి లేనంత డిమాండ్ ఉంటుంది అనడంలో ఎటువంటి ఆశ్చర్యం లేదు. టీటీడీలోని నిర్వహణ కార్యక్రమాలను టీటీడీ పాలకమండలే స్వయంగా చూస్తూ ఉంటుంది. అయితే గతంలో 18 మంది సభ్యులతో కూడిన పాలకమండలి నియామకం జరిగేది. 2019లో ఏపీ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నడూ లేని విధంగా, కనీవిని ఎరుగని రీతిలో దాదాపు 35 మంది సభ్యులతో టీటీడీ పాలక మండలిని ఏర్పాటు చేయడంతో పాటుగా, పలు రాష్ట్రాలకు సంబంధించిన టీటీడీ స్థానిక సంస్థల ఛైర్మన్ లను సైతం టీటీడీ పాలక మండలి సభ్యుల తరహాలోనే వ్యవహరించే విధంగా నిర్ణయం తీసుకుంది. గతంలో అధిక ప్రాధాన్యం తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన వారికే ఇచ్చే సాంప్రదాయం ఉండేది. ఇక బయట రాష్ట్రాలకు చెందిన వారికి ఒక్కొక్కరికి మాత్రమే పాలక మండలిలో చోటు కల్పించేవారు. వైసీపీ ప్రభుత్వం ఈ సాంప్రదాయానికి విరుద్ధంగా బయట రాష్ట్రాల వారికే అధిక మందికి పాలక మండలిలో స్థానం కల్పించింది. దీంతో పాలక మండలి నియామకంపై హిందూ సంఘాలు, ప్రతిపక్షాలు, శ్రీవారి భక్తులు వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. కానీ అవేవీ లెక్కలోకి తీసుకోకుండా ముందుగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం 35 మందితో పాలక మండలి కమిటీని కొనసాగించింది. వైసీపీ ప్రభుత్వం పాలక మండలి నియమించి దాదాపు నాలుగు సంవత్సరాలు పూర్తి కావడంతో పాటుగా ఈ ఏడాది ఆగస్టు 12వ తారీఖుకి పాలక మండలి గడువు ముగియనుంది. 2021 ఆగస్టు 12వ తారీఖున టీటీడీ ఛైర్మన్ గా వైవీ సుబ్బారెడ్డిని రెండోసారి నియమిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, టీటీడీ పాలక మండలి సభ్యులను మాత్రం సెప్టెంబర్ చివరి వారంలో నియమించింది. ఛైర్మన్ గా వైవీ.సుబ్బారెడ్డి బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచే పాలకమండలి గడువు అమలులోకి వస్తుంది. అలా ప్రస్తుత పాలకమండలి గడువు ఆగస్టు 12వ తేదీతో ముగియనుంది. ఏపీ రాష్ట్రంలో ఎన్నికల సమయం దగ్గర పడుతున్న తరుణంలో టీటీడీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి గత కొంత కాలంగా బిజీ బిజీగా రాజకీయాలను చక్క బెట్టడంతో పాటుగా, టీటీడీ నిర్వహణ వ్యవహారాలను సైతం చూస్తూ వస్తున్నారు. అయితే రెండు భాధ్యతలు టీటీడీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డిపై ప్రభుత్వం పెట్టడంతో అధిక సమయం రాష్ట్రంలోని పలు నియోజకవర్గాలను సందర్శిస్తూ అక్కడి పరిస్థితులను స్వయంగా చూసుకోవాల్సి వస్తుంది. ఈ తరుణంలో వైవీ.సుబ్బారెడ్డి అవసరం ఉన్న కారణంగా మరోసారి టీటీడీ ఛైర్మన్ గా భాధ్యతలు నిర్వహణ ఇచ్చే విషయంపై ప్రభుత్వం వెనుకడుగు వేస్తోంది. ఈ తరుణంలో ఏపీ ప్రభుత్వం రెండు ఆప్షన్లపై మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇందులో మొదటి ఆప్షన్ నూతన పాలక మండలి ఏర్పాటు చేయడం గానీ, రెండోవ ఆప్షన్ మరో ఏడాది పాటు తాత్కాలికంగా టీటీడీ నిర్వహణ భాధ్యతలు చూసుకునేందుకు స్పెసిఫైడ్ అథారిటీని నియమించాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈ రెండు ఆప్షన్స్ లో రెండోవ ఆప్షన్ పైనే ప్రభుత్వం ఎక్కువ మక్కువ చూపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి గడువు ఈ ఏడాది ఆగస్టుకి ముగియనున్న క్రమంలో ఆశావాహుల సంఖ్య అధికంగానే ఉన్నట్టు సమాచారం. పాలక మండలిలో స్థానం దక్కించుకునేందుకు ఇప్పటికే ఆశావాహులు కేంద్రంలోని కీలకమైన నాయకులు, గవర్నర్ లు, ఇతర రాష్ట్ర సీఎంల వద్ద నుండి వద్ద ఏపీ రాష్ట్ర ప్రభుత్వంకు సిఫార్సులు సైతం పంపినట్లు తెలుస్తుంది. టీటీడీ పాలక మండలిలో చోటు దక్కించుకునేందుకు సిఫార్సు లేఖలు అధికంగా వస్తుండడం ఏపీ ప్రభుత్వంకు పెద్ద తలనొప్పిగా మారింది. ఇదే తంతూ కొనసాగితే ప్రస్తుతం పాలక మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులతో పాటుగా 50 మంది సభ్యులు ఉండగా, పాలక మండలిలో సభ్యుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తుంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియమించిన జంబో పాలక మండలిపై, పాలక మండలిలోకొందరు అనర్హులు ఉన్నారని బిజేపి నేతలు కోర్టుకు వెళ్ళగా, ఇప్పటికి ఆ విషయం కోర్టులోనే ఉంది. ప్రత్యేక ఆహ్వానితులకు పాలక మండలిలో చోటు లేదంటూ కోర్టు ఆర్డినెన్స్ జారీ చేయడంతో 35 మంది పాలక మండలి సభ్యులుగా ఉండాలని కోర్టు ఆదేశం జారీ చేయడంతో ఇకపై నియమించే పాలక మండలిలో కేవలం 35 మంది సభ్యులకే చోటు కలిగించే పరిస్థితి ఉంది. మరో వైపు ఎపిలో ఎన్నికలు దగ్గర పడే అవకాశం ఉన్న క్రమంలో ఇప్పుడు టీటీడీ పాలక మండలి ఏర్పాటు చేస్తే, బయటి వ్యక్తులకు అవకాశం కల్పిస్తే ఏపీలోని కొందరు ముఖ్య నేతల నుండే అసంతృప్తి ఎదురు అయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంకు వచ్చిన ఒత్తిడుల నేపథ్యంలో పాలక మండలి నియమాకం కంటే స్పెసిఫైడ్ అథారిటిని నియమించే యోచనలో ఏపీ ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. అయితే టీటీడీ పాలక మండలి నియమిస్తే టీటీడీ ఛైర్మన్ పదవికి జంగా కృష్ణమూర్తితో పాటుగా, చెవిరెడ్డిభాస్కర్ రెడ్డి ఆశిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే రాష్ట్ర ప్రభుత్వం టీటీడీ పాలక మండలిపై వస్తున్న ఒత్తిడులను తట్టుకుని పాలక మండలి నియమిస్తుందా. లేక స్పెసిఫైడ్ అథారిటీని నియమిస్తుందా అనే మాత్రం వేచి చూడాలి.

# వజ్రాల కోసం వేట

గుంటూరు, జూలై 25, మీరు అదృష్టవంతులా..? మీ అదృష్టంపై మీకు నమ్మకం ఉందా..! అయితే ఛలో పుట్లగూడెం.. ఈ ఊరు పేరు కొత్తగా వింటున్నారని అనుకోవద్దు. ఇది ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో ఉన్న ఓ మారుమూల గ్రామం. అక్కడ ఏముందంటారా..? అయితే ఈ స్టోరీ చదవాల్సిందే..!కృష్ణానది తీర ప్రాంతంలో వజ్రాలు దొరుకుతాయన్న నానుడి మీరు వినే ఉంటారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని బెల్లంకొండ మండలం పులిచింతల నుంచి అచ్చంపేట మండలం పుట్లగూడెం వరకూ వ్యాపించిన కొండల్లో వజ్రాలు దొరుకుతాయన్నది అక్కడి స్థానికుల నమ్మకం. ఈ నమ్మకానికి చరిత్ర పుస్తకాల్లో ఉన్న కథ కూడా ఒక కారణం. ఇంతకీ అసలు అదేంటంటే..?ప్రపంచ ప్రసిద్ధి చెందిన కోహినూర్ వజ్రం గుంటూరు జిల్లా బెల్లంకొండ మండలం కోళ్ళూరులోనే దొరికింది. ఇది మన చరిత్ర పుస్తకాల్లోనే ఉంది. అప్పటి నుంచి ఈ ప్రాంతంలో వజ్రాల దొరుకుతాయన్న నమ్మకం ఉంది. దీంతో ప్రతి ఏటా వజ్రాల వేట సాగుతుంటుంది. కోహినూర్ వజ్రాన్ని చూసిన నవాబు 'కోయీ నహీ నూర్' అంటూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసినట్లు.. తర్వాత అదే కోహినూర్‌గా మారిందని స్థానికంగా ఒక కథ కూడా ప్రచారంలో ఉంది. తొలకరి జల్లులు పడితే రైతులు ఎంత సంతోషపడతారో.. అంతకంటే ఎక్కువగా ఈ ప్రాంతంలో అదృష్టవంతులు ఆనందిస్తారు. వర్షాలు పడటంతోనే చిన్న చిన్న కర్రలు చేతిలో పట్టుకొని మహిళలు, వృద్ధులు, పిల్లలు వేటకు బయల్దేరతారు. ఉదయాన్నే టిఫిన్ తిని వచ్చే వీళ్లు సాయంత్రం నాలుగు గంటల వరకూ వజ్రాల వేట సాగిస్తారు. వజ్రాల వేటతో పాటు రంగు రాళ్ళు కూడా సేకరిస్తారు. అయితే వీటిని స్థానిక వ్యాపారులు తక్కువ ధరకే కొనుగోలు చేస్తుంటారు. పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం జరగకముందు వినుకొండ, నర్సరావుపేట, త్రిపురాంతకం ప్రాంతాల నుంచి వచ్చి వజ్రాల కోసం వెదికేవారు. ప్రాజెక్టు నిర్మాణంతో బెల్లంకొండ మండలంలోని పలు ప్రాంతాలు ముంపు నీటిలో మునిగిపోయాయి. దీంతో ప్రస్తుతం ఇతర ప్రాంతాల నుండి వచ్చేవారి సంఖ్య బాగా తగ్గింది. స్థానికంగా ఉన్న వ్యాపారులు ఒక్కో సమయంలో రోజుకు మూడు వందల రూపాయలు కూలీ ఇచ్చి మహిళలు చేత రాళ్ళు ఏరిస్తుంటారు. వాళ్ళు తీసుకొచ్చిన రాయిలో నాణ్యతను బట్టి డబ్బులు ఇస్తుంటారు. ఇక్కడ దొరికిన రాళ్ళను ముంబైలో విక్రయిస్తుంటారు.

# అనాథ రక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నిరంతర సేవకుడు

ఆళ్ళగడ్డ ప్రతినిధి జులై 25 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో అనాథ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు మరింత గా పెరిగాయి. కుటుంబ సభ్యులు :- వల్లంకొండు లక్ష్మి నారాయణ , లక్ష్మి గౌరీ దంపతుల కుమారుడు వ్యవస్థాపకుడు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు. కుటుంబ జీవనం : వల్లంకొండు సాయి సుదర్శన్ రావు తల్లితండ్రులు నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో వృత్తి రీత్యా హోటల్ పెడుతూ జీవనం సాగిస్తున్నారు. సాయి సుదర్శన్ రావు ఆళ్లగడ్డ పట్టణములోని అపోలో ఫార్మసీ మెడికల్ స్టోర్ లో చిరుద్యోగి. ఒక పక్క డ్యూటీ చేస్తూ మరో పక్క చాగలమర్రి మండల పరిసర ప్రాంతాల నుండి పట్టణములో జరిగే ఏ శుభకార్యము అయిన జరిగితే అక్కడ మిగిలిన పదార్థాలను వృధా చేయకుండా పేదలకు పలు చోట్ల పంచి ఆకలి తీరుస్తున్నాడు. అతి చిన్న వయసులోనే ఇలాంటి మహోన్నతటి ఆలోచన రావడం విశేషం. అదే విధంగా ఈరోజుల్లో ఎవరి పనుల్లో వారు బిజీ గా ఉన్నారు. అలాంటిది వ్యవస్థాపకుడు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు తానే స్వయంగా అర్ధరాత్రి 12 గంటలకు గానీ , ఉదయం గానీ , మధ్యాహ్నం గానీ ఏ సమయాల్లో అయిన బోజనాలు మిగిలితే ఆటో తెప్పించుకొని ఆటోకి డీజిల్ మైన డబ్బులు ఇప్పించి మిగిలిపోయిన బోజనాలు పంచి పెట్టి వస్తుంటాడు. అదే విధంగా కరోనా సమయము నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. అనాథ రక్షక్ సేవా ఫౌండేషన్ స్థాపించి దాదాపుగా 2 సంవత్సరాలు పూర్తి అయింది. అదే విధంగా కరోనా సమయములో ఎనలేని సేవలు చేశారు.× ఇప్పటి వరకు చేసిన / చేస్తున్న సేవలు :- 2 సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు దాదాపుగా 80 కార్యక్రమాలు పైగా మిగిలిన బోజనాలు పంచి పెట్టడం జరిగింది. 2023వ సంవత్సరంలో ఏప్రిల్ నెలలో భారీగా ఎండ తీవ్రత ఎక్కువ ఉండటంతో దాదాపుగా 40 రోజులు అనాథ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారముతో ఉచిత మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా ఎక్కడైనా అనాథలుగా వృద్దులు కనిపిస్తే 9948340319 , 8639004420 ఈ నంబర్లకు సంప్రదించమని కోరారు. అంతే కాకుండా అనాథ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరింత సేవా కార్యక్రమాలు చేసి మరెంతో మందికి మా సేవా కార్యక్రమాల ద్వారా ఆదర్శంగా నిలుస్తామని చెప్తున్న వ్యవస్థాపకుడు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు తెలిపారు. అనాథ రక్షక్ సేవా ఫౌండేషన్ కమిటీ సభ్యులు వ్యవస్థాపకుడు : వల్లంకొండు సాయి సుదర్శన్ రావు సహాయక సభ్యులు : ఆటో వాసు ,నాసీర్ పఠాన్ ,ఆచారి ,యువతేజ .అందుకున్న పురస్కారాలు : ఇప్పటి వరకు దాదాపుగా 8 పురస్కారాలు అందుకున్నారు. ఇంకా ఎవరైనా అనాథ రక్షక్ సేవా ఫౌండేషన్ జరిగే కార్యక్రమాలు చూడాలి అనుకున్నవారు ఫేస్బుక్ ఐడి ఉంటుంది అందులో చూసి వీక్షించండి అని తెలిపారు. ఎవరైనా సహాయం చేయాలి అనుకుంటే ఫోన్ పే / గూగుల్ పే నంబర్ 9948340319 ఈ నంబర్ కి చేయమని కోరారు.





## ఏపీలో మూతపడిన 118 స్కూళ్లు

విశాఖపట్టణం, జూలై 25, రాష్ట్రంలో పలు చోట్ల పల్లెబడులను జగన్ సర్కార్ మూసేసింది. 2023-24 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తగ్గడమే అందుకు కారణం. దీంతో మూడో తరగతి, నాలుగో తరగతి, ఐదో తరగతులను ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం చేస్తున్నారు. 1, 2 తరగతుల్లో విద్యార్థుల చేరికలు తగ్గాయి. గతేడాది పదిమంది లోపు విద్యార్థులున్న బడుల్లో ఈ ఏడాది ఒక్కరూ చేరలేదు. ఉన్నవారు వేరే పాఠశాలలకు వెళ్లిపోవడంతో విద్యార్థులు లేరంటూ రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది 118 ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం మూసేసింది.

# కలకలం రేపుతున్న సునీత కామెంట్స్

కడప, జూలై 25, వివేకా హత్య కేసులో సీబీఐ కోర్టుకు సమర్పించిన ఛార్జ్ షీట్ లో సంచనాలు వెలుగుచూస్తు?న్నాయి. వివేకా కుమార్తె సునీత వాంగ్మూలంలో వైఎస్ భారతి, సజ్జలపై చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ కోర్టుకు ఛార్జ్ షీట్ సమర్పించింది. ఈ ఛార్జ్ షీట్ లో సంచలన విషయాలు ప్రస్తావించింది సీబీఐ. వివేకా కుమార్తె సునీత దర్యాప్తులో వెల్లడించిన కీలక విషయాలను ఛార్జ్ షీట్ లో ప్రస్తావించింది సీబీఐ. వైఎస్ భారతి 2019 మార్చి 22న... ఇంటికొచ్చి కలుస్తానంటూ తనకు ఫోన్ చేశారని సునీత తెలిపారు. తనకు పనిఉందని చెప్పడంతో ఎక్కువ సమయం తీసుకోనని చెప్పి... భారతి, వైఎస్ విజయమ్మ, సజ్జల రామకృష్ణారెడ్డి, అనిల్ రెడ్డి మా ఇంటికి వచ్చారన్నారు. ఆ సమయంలో భారతి కొంత ఆందోళనకరంగా కనిపించారన్నారు. వివేకా మరణించిన తర్వాత పలకరింపునకు తొలిసారి ఇంటికొచ్చినందుకు అలా బాధగా ఉన్నారని అనుకున్నానన్నారు. అప్పుడు భారతి ఇకపై ఏం చేసిన సజ్జలతో టచ్‌లో ఉండాలని చెప్పారన్నారు. వివేకా హత్యపై మీడియాతో మాట్లాడాలని తనకు సజ్జల చెప్పారన్నారు. మీడియాతో మాట్లాడేటప్పుడు జగనన్నతో పాటు అవినాష్ పేరు కూడా ప్రస్తావించాలని సలహా ఇచ్చారని సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో సునీత స్పష్టం చేశారు. సునీత ఓ వీడియో రికార్డు చేసి సజ్జలకు పంపిస్తే.. వీడియో కాదు ప్రెస్ మీట్ పెట్టాలని చెప్పినట్లు పేర్కొన్నారు. అయితే అది తనకు ఇబ్బందిగా అనిపించిందన్నారు సునీత. అవినాష్ అభ్యర్థిత్వాన్ని వివేకా కోరుకోలేదన్నారు. మా రెండు కుటుంబాల మధ్య దశాబ్దాలుగా వివాదాలు ఉన్నాయని సునీత వాంగ్మూలంలో పేర్కొన్నారు. వివేకా హత్య కేసు ఛార్జ్ షీట్ లో ఫొటోలు, గూగుల్ టేకౌట్, లోకేషన్ డేటాను సీబీఐ కోర్టుకు సమర్పించింది. వివేకా హత్యకు వైఎస్ అవినాశ్, భాస్కర్ రెడ్డి కుట్ర చేశారని వెల్లడించింది. వివేకా హత్య కేసుపై దర్యాప్తు ఇంకా కొనసాగుతుందని తెలిపింది. పీఏ కృష్ణారెడ్డిపై కూడా అనుమానాలు ఉన్నాయని, అయితే ఆధారాలు లభించలేదన్నారు. ఆధారాలు చెరిపివేత సమయంలో మనోహర్ రెడ్డి ఉన్నప్పటికీ హత్యలో అతని ప్రమేయం నిర్ధారణ కాలేదన్నారు. వివేకా ఇంట్లో వైఫై రూటర్లకు కనెక్టు అయిన వారి వివరాలు సేకరిస్తున్నామని సీబీఐ కోర్టుకు తెలిపింది. వైఫై రూటర్స్ నుంచి వివరాల కోసం అమెరికా అధికారులను సంప్రదించామన్నారు. వివేకా లేఖపై నిన్ హైడ్రేన్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, వీటి ఫోరెన్సిక్ నివేదిక అందాల్సివుందని సీబీఐ ఛార్జ్ షీట్ లో పేర్కొంది. వైఎస్ వివేకా హత్య కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసు నుంచి విచారిస్తున్న సీబీఐ వైఎస్ షర్మిలను కూడా సాక్షిగా ప్రస్తావించింది. 259వ సాక్షిగా పేర్కొంటూ కేంద్ర దర్యాప్తు సంస్థ... కోర్టుకు ఛార్జ్ షీట్ సమర్పించింది.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం



ఎమ్మిగనూరు టౌన్ జూలై 25 విభారె న్యూస్:- రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలంటూ విద్యార్థి సంఘాలు చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది మంగళవారం విద్యా విద్యార్థి సంఘాలైన ఏఐఎస్ఎఫ్, టీఎన్ఎస్ఎఫ్, ఎన్ ఎస్ యు ఐ ,డి ఎస్ ఎఫ్ , ఏఐఎస్ఎ, వి ఆర్ ఎఫ్ సంఘాల పిలుపుమేరకు ఎమ్మిగనూరు పట్టణంలో స్కూలు కళాశాలలో బంద్ పాటించాయి. అనంతరం విద్యార్థి సంఘాలు ర్యాలీగా స్థానిక వైయస్సార్ సర్కిల్ వద్ద ధర్నా చేపట్టాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజయేంద్ర టీఎన్ఎస్ఎఫ్ సురేంద్ర రెడ్డి ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్,డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు బాలు, వీఆర్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగరాజులనాగరాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగం భ్రష్టు పట్టిందని, రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారని, నాడు నేడు ద్వారా పాఠశాలలు అధ్వాన్నంగా తయారయ్యాయని , ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయడం లేదని, జీవో నంబర్ 117 ద్వారా పాఠశాలల విలీనం వల్ల మూడు, నాలుగు, ఐదు తరగతి విద్యార్థులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వమే ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వ విద్యాలయాలలో ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## మణిపూర్ లో దళిత మహిళ పే హింసకాండను పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి







పెద్దకడబూరు జూలై 25:౧ ( విభారె న్యూస్). పెద్దకడబూరు మండలంలోని సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపుమేరకు రాస్తారోక కార్యక్రమం చేయడం జరిగింది ఈ విషయం ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ రైతు సంఘం నాయకులు మబ్బు ఆంజనేయ మాట్లాడుతూ ×మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి హింసకాండను ఖండిస్తున్న పెద్దకడబూరు సిపిఐ నాయకులు ..తక్షణమే కేంద్రము రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మణిపూర్ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలందరికి కూడా రక్షణ కల్పించాలని మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని శాంతిని నెలకొల్పాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాము. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిగ్గు తెచ్చుకొని మహిళలపై అత్యాచారాలు చేసిన వారిపైన కఠినంగా శిక్షించాలని సిపిఐ గా హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమం లోసిపిఐ నాయకులు తిక్కన్న డోలు హనుమంతు రెక్కల గిడ్డయ్య రామాంజనేయులు అమరేష్ పింజారి భాషలక్ష్మన్న తదితరిపార్టీకార్యకర్తలు పాల్గొన్నారు

## అందరికీ రక్షణ - జగనన్న సురక్ష

నంద్యాల మా ప్రతినిధి జూలై 25 విభారె న్యూస్ :- 37 మరియు 38 వార్డు సచివాలయలు నందమూరి నగర్, వైయస్సార్ నగర్ లకు సంబంధించిన జగనన్న సురక్ష కార్యక్రమం వైయస్సార్ నగర్ నందు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సావిత్రమ్మ , సంజిదా, వార్డు ఇంఛార్జి లు టీవీ రమణ , యూసఫ్ , అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. వార్డులకు సంబంధించిన ప్రజలకు సురక్ష కార్యక్రమం కింద వివిధ రకాల సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించాడు. వార్డు ప్రజాప్రతినిధులు సచివాలయం రెండు వార్డు లకు సంబంధించిన సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ ప్రజలు పాల్గొన్నారు.



# ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్





కర్నూలు, జులై 25విభారె న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విఫలం.. ఎపి ఆటో వర్కర్స్ యూనియన్.. అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలైందని ఆటో కార్మికుల ఐక్యమత్యంతో ఈ ప్రభుత్వంపై పోరాడి సంక్షేమ బోర్డ్ ఏర్పాటుకు పోరాటం చేయాలని ఏపీ ఆటో వర్కర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ ( ఏ ఐ టి యు సి )నగర కార్యదర్శి కృష్ణారెడ్డి .. కర్నూల్ నగరంలోని మిలటరీకాలనీలా ఆటో వర్కర్స్ యూనియన్ జెండావిష్కరించారు.. సందర్భంగా ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు బి వెంకటేష్ జి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు శాపంగా మారిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలని పెట్రోల్ డీజిల్ గ్యాస్ జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలని ఆటో కార్మికులను ఆదుకోవాలని కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల వల్ల తినడానికి తిండి లేక వచ్చిన డబ్బులతో జీవనం కొనసాగించలేని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆటో కార్మికులను ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు .రాష్ట్ర ప్రభుత్వం నెలకు పదివేల రూపాయలు చొప్పున ఆటో కార్మికులకు ఇవ్వాలన్నారు.. ఆటో కార్మికులకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు అమలు చేయాలన్నారు. కార్మికుల పిల్లలకు ఉచితంగా చదువు అవకాశం కల్పించి ఇళ్ల స్థలాలు పక్కా గృహాలు నిర్మించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నగర నగర అధ్యక్షులు రాము, ఈశ్వర్ రెడ్డి, జయరమి రెడ్డి, మిలిటరీ కాలనీ ఆటో యూనియన్ నాయకులు బాలరాజ్ మురళి రాజు గౌడ్ గోపాల్ వెంకటేశ్వర్ గౌడ్ దేవరాజ్ మధు నరేష్ గౌడ్ అనిల్ భాష పాల్గొన్నారు.

# కల్లూరు మండలంలో రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం.



**ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్**

కల్లూరు , జులై 25విభారె న్యూస్ : రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్,ఏఐఎస్ఎ, టిఎన్ఎస్ఎఫ్,ఎన్ఎస్ యూఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర వ్యాపిత విద్యాసంస్థల బంద్ కల్లూరు మండలంలో విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. శరత్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక,ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు. నాడు పాదయాత్ర లో అనేక మాయ మాటలు చెప్పి, గద్దెనెక్కిన తర్వాత హామీల ఊసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ హాస్టలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. నాడు నేడు ద్వారా సంక్షేమ వసతి గృహాలను అభివృద్ధి చేస్తామని అనేక ప్రగల్బాలు పలికి చివరికి అతని తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనేక ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అనేక సభల్లో మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ప్రతి ఏటా డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తానని చెప్పి, పట్టించుకోవడం లేదని, దీంతో విద్యార్థులకు చదువులు చెప్పే పంతులు కరువయ్యారని అన్నారు. రాష్ట్రంలో జీవో నెంబర్ 117 ని తీసుకొచ్చి, పాఠశాలల విలీన ప్రక్రియను ప్రారంభించారని, విలీనం కాబడిన 3,4,5 తరగతుల విద్యార్థులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడి అరికట్టి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెస్తామని చెప్పి, నేడు ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి సహకరిస్తున్నారని అన్నారు. గతంలో జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థుల కడుపులు నింపుతే, జగన్ మోహన్ రెడ్డి వచ్చాక విద్యార్థుల కడుపులు మాడుస్తున్నారని అన్నారు. ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వమే ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తే, ఈ ప్రభుత్వం వచ్చాక పాఠ్యపుస్తకాలను ఇవ్వకుండా, విద్యార్థుల స్వయంగా బయట కొనుక్కొని చదువుకునే పరిస్థితిని తెచ్చారని అన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో బోధన,బోధనేతర పోస్టులు అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. అంతేకాకుండా జీవో నెంబర్ 77 ని తీసుకొచ్చి,ఉన్నత విద్యా కు శాపంగా మార్చారని అన్నారు.ఈ బంద్ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు పవన్, స్టాలిన్,చాంద్ భాష,గిరి,వలి,రియాజ్ తదితరులు పాల్గొన్నారు. ఎస్. శరత్ కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, కర్నూలు.

## పేదలకు అండగా జగనన్న సురక్ష





ఎమ్మిగనూరు టౌన్ జూలై 25 విభారె న్యూస్:-రాష్ట్రంలో పేదలకు అండగా జగనన్న సురక్ష కార్యక్రమం ఉందని సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక 27,28,29వ వార్డు సచివాలయాలలో లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించడమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమన్నారు.వార్డు వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి వాళ్ళ సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తేవాలన్నారు.జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వంఅందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు, వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, కౌన్సిలర్లు, వార్డు వాలంటీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి బిసిపిఐ

కర్నూలు, జులై 25విభారె న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి తెలుగులో భాగంగా కర్నూల్ కలెక్టరేట్ ముందు సిపిఐ పార్టీ నగర సమితి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ ఎన్ రసూల్ ముఖ్య అతిథులుగా హాజరైనరు ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ నగర సహాయ కార్యదర్శి శ్రీ మహేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మా వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంఅల్లర్లతో గత మూడు నెలలుగా తగలబడుతుంటే కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం కూడా కలగజేసుకోకుండా శాంతింప చేయకుండా రూమ్ నగరం తగలబడుతుంటే రాజ్ ఫిడెల్ వాయిస్ తో పైశాచిక ఆనందాన్ని పొందినట్టు కేంద్ర ప్రభుత్వం లోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హోం మంత్రి అమిత్ షా ఏమాత్రం ఆ రాష్ట్రాల గురించి గానీ అక్కడున్న పరిస్థితులపై మాట్లాడకుండా విదేశీ పర్యటనలో బిజీగా ఉండడం మన దేశ ప్రధానికి తగునా అని తక్షణమే మణిపూర్ రాష్ట్రం సీఎం ను తొలగించాలని మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని మహిళలను మహిళలను రేప్ చేసి ఊరేగించినటువంటి మానవ మృగాలను తక్షణమే ఉరితీయాలని ఈ సందర్భంగా ఫర్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి శ్రీరామ కృష్ణారెడ్డి సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు నగర కార్యవర్గ సభ్యులు కుమారు బీసన్న కాజా హుసేని నాగరాజు అన్వర్ బాబయ్య మున్ని నాగరాజు మరియు కొంతమంది పాల్గొన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారాని కై విద్యాసంస్థల బంద్ విజయవంతం



ఆదోని, జులై 25విభారె న్యూస్ :ఆదోని పట్టణం నందు ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ ప్రభుత్వ పాఠశాలలు, మరియు కళాశాలలు,ఏ ఐ ఎస్ ఎఫ్, ఏ ఐ ఎస్ ఏ, టి ఎన్ ఎస్ ఎఫ్, బి డి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బందు చేయడం జరిగింది.బంధు అనంతరం ఎమ్మిగనూరు సర్కిల్ నుండి బీమా సర్కిల్ వరకు ప్లేట్స్ చేతుల్లో పట్టుకుని ర్యాలీ నిర్వహించి భీమా సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి :యస్. షాబీర్ భాష, టి ఎన్ ఎస్ ఎఫ్ డివిజన్ అధ్యక్షులు : బేస్త సూర్య, ఏ ఐ ఎస్ ఏ డివిజన్ ప్రధాన కార్యదర్శి:అనిల్, బి డి ఎస్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ : పగడాల రమేష్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు నాణ్యమైన భోజనం లేక, సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. పెరిగిన నిత్యావసరల ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని అనేక రూపాలలో ఆందోళన నిర్వహించిన ఈ ప్రభుత్వానికి చలనం లేదని వాపోయారు . అధికారంలోకి రాక ముందు జగన్మోహన్ రెడ్డి అనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన తర్వాత విద్యార్థుల్ని మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద, బడుగు, బలహీన, ఇంటర్మీడియట్ విద్యార్థులకు గతంలో ప్రభుత్వం ఉచితంగా మెటీరియల్స్ ఇచ్చేవారని, కానీ ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. డిగ్రీ విద్యా విధానంలో ప్రవేశపెడుతున్న మేజర్, మైనర్ సబ్జెక్టు విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు చదువు చెప్పే వారు కరువయ్యారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 53వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం:77 వలన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద పీజీ విద్యార్థులు చదువుకోలేకపోతున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. నూతన జాతీయ విద్యా విధానం వలన రాష్ట్రంలో వేల సంఖ్యలో స్కూల్స్ మూతపడ్డాయని 3,4,5 తరగతుల విలీనం వలన విద్యార్థులకు విద్య దూరమవుతుందన్నారు. విశ్వవిద్యాలయలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, నాన్ టీచింగ్ పోస్టులను కూడా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు . అనంతరం విద్యా సంస్థలు బంద్ నిర్వహించారు, ఇప్పటికైనా

**ఏ ఐ ఎస్ ఎఫ్, టి ఎన్ ఎస్ ఎఫ్, ఏ ఐ ఎస్ ఏ, బి డి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాలు**
**విద్యారంగంలో నేలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**
**జీవో నెంబర్ 77 రద్దు చేయాలని నిరసన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని బిక్షాటన**



రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని నిత్యా రంగంలో ఉన్నటువంటి సమస్యలను అలాగే సాంఘిక సంక్షేమ హాస్టల్లో నేలకొన్నటువంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో విద్యార్థి సంఘాలు అన్ని కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా కూడా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో . ఏ ఐ ఎస్ ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు యు దస్తగిరి, డివిజన్ సహాయ కార్యదర్శి మల్లికార్జున, లక్ష్మీనారాయణ,నాయకులు :వీరంద్ర, అభిమిత్ర, శివ, ప్రభాకర్, టి ఎన్ ఎస్ ఎఫ్ డివిజన్ కార్యదర్శి : బల్లెకల్ సూర్య, జిల్లా అధికార ప్రతినిధి: తేజ, నూర్, బి డి ఎస్ ఎఫ్ డివిజన్ నాయకులు :సాగర్, తాహెరు, యోహన్, వెంకీ, మణి,ఏ ఐ ఎస్ ఏ నాయకులు నరసింహులు, బసవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190